**Publication:** Eenadu
**Date:** 31/07/2013
**Edition:** Hyderabad
**Page No.:** 2
**Headline:** Gitanjali school students are winners of TCS IT quiz



# టీసీఎస్ క్విజ్ విజేత గీతాంజలి స్కూల్

**నారాయణగూడ:** టీసీఎస్ ఇంటర్ స్కూల్ ఐటీ క్విజ్ పోటీలో గీతాంజలి స్కూల్ విజేతగా నిలిచింది. రన్నరప్‌గా కిడ్జీ స్కూల్ నిలిచింది. కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో టీసీఎస్ ఐటీ విజ్ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు 'స్మార్ట్ టెక్ విజార్డ్' శీర్షికన ప్రత్యేక క్విజ్ నిర్వహించారు. శ్రీచైతన్య టెక్నో, గీతాంజలి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కిడ్జీ, ఓబుల్‌రెడ్డి పాఠశాలలు ఫైనల్‌కు చేరాయి. విజేతలకు ఐపోడ్, గెలాక్సీ టాబ్లెట్‌లను అందజేశారు. ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి డా.శ్రీకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ప్రశంసించారు. టీసీఎస్ రీజినల్ హెడ్, ఉపాధ్యక్షుడు వి.రాజన్న పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న శ్రీకర్‌రెడ్డి